## బీమాతో రైతు కుటుంబాలకు ధీమా



రైతుబీమా ప్రొసీడింగ్‌లను అందజేస్తున్న నాయకులు

పిట్లం, అక్టోబర్ 7: సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన రైతు బీమా పథకం అన్నదాత కుటుంబాలకు ధీమా కల్పిస్తున్నదని బీఆర్ఎస్ నాయకుడు విజయ్ అన్నారు. ఆయన శనివారం తిమ్మానగర్ రైతువేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇద్దరికి రైతుబీమా ప్రొసీడింగ్ కాపీలను అందజేశారు. గ్రామానికి చెందిన కిష్టయ్య, పల్లె రాజు ఇటీవల మరణించారు. దీంతో ప్రభుత్వం వారి నామినీలకు రైతుబీమాను మంజూరు చేసింది. నామినీలు కిష్టవ్వ, లలితకు రూ.ఐదు లక్షల చొప్పున ప్రొసీడింగ్ కాపీలను అందజేశారు. డీసీసీబీ డైరెక్టర్ సాయిరెడ్డి, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు దేవేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు పండరి, ఏఈవో ప్రదీప్ పాల్గొన్నారు.

# మండల కేంద్రాల్లో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు

### జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్‌షిండే

నిజాంసాగర్, అక్టోబర్ 7: నియోజకవర్గంలోని ఆయా మండల కేంద్రాల్లో సెంట్రల్ లైటింగ్‌ను ఏర్పాటు చేస్తున్నామని జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్‌షిండే అన్నారు. బిచ్కుందలో సెంట్రల్ లైటింగ్ పనుల కోసం నిధులు మంజూరు కావడంతో ఆయన పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బిచ్కుందలో రోడ్డు విస్తరణతో పాటు సెంట్రల్ లైటింగ్ పనులను కూడా చేపడుతున్నామని చెప్పారు. పనులు పూర్తయితే బిచ్కుంద పట్టణం మరింత అభివృద్ధి చెందుతున్నదని అన్నారు. రోడ్డు విస్తరణతో వ్యాపారపరంగా మరింత అభివృద్ధి సాధ్యమని తెలిపారు. పనులు నాణ్యతతో వేగవంతంగా పూర్తయ్యేలా చూడాలని అధికారులకు సూచించారు. ఆయనవెంట సొసైటీ చైర్మన్ బాలు తదితరులు ఉన్నారు.



బిచ్కుందలో పనులను పరిశీలిస్తున్న జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్‌షిండే

### సెంట్రల్ లైటింగ్ పనులు ప్రారంభం..

పెద్ద కొడప్‌గల్, అక్టోబర్ 7: మండల కేంద్రంలో రూ.3.50లక్షలతో చేపట్టే సెంట్రల్ లైటింగ్ పనులను సర్పంచ్ తిర్మల్‌రెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యే షిండే సహకారంతో సెంట్రల్ లైటింగ్‌కు నిధులు మంజూరయ్యాయని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ విఠల్, నాయకులు గోపాల్ సింగ్, పుండలిక్ నాయక్, హన్మంత్ తదితరులు పాల్గొన్నారు.

# సొసైటీ గోదాం నిర్మాణానికి భూమి పూజ

నిజాంసాగర్, అక్టోబర్ 7: బిచ్కుంద మండలంలోని సీతారాంపల్లి గ్రామంలో పెద్దకొడప్‌గల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్మించనున్న 250 మెట్రిక్ టన్నుల గోదాం కోసం శనివారం భూమి పూజ నిర్వహించారు. పెద్దకొడప్‌గల్ ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి, బిచ్కుంద జడ్పీటీసీ రాజు శ్రీహరి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతుల అవసరాలకు అనుగుణంగా గోదాం నిర్మాణాన్ని చేపడుతున్నామని చెప్పారు. పనులు పూర్తయితే రైతులకు సౌకర్యంగా ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో బిచ్కుంద మార్కెట్ కమిటీ చైర్మన్ నాగ్‌నాథ్‌పటేల్, బీఆర్ఎస్ బిచ్కుంద మండల అధ్యక్షుడు వెంకట్రావ్‌దేశాయ్, సొసైటీ అధ్యక్షుడు హన్మంత్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు సంగారెడ్డి, సర్పంచ్ చంద్రకళా నారాయణరెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.



భూమి పూజ చేస్తున్న పెద్దకొడప్‌గల్ ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి, జడ్పీటీసీ రాజు శ్రీహరి

# గృహలక్ష్మి ప్రొసీడింగ్ పత్రాల అందజేత

నిజాంసాగర్/ పెద్దకొడప్‌గల్, అక్టోబర్ 7: నిజాంసాగర్ మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో సర్పంచ్ బాలయ్య ఉప సర్పంచ్ వెంకటేశంతో కలిసి 14 మందికి గృహలక్ష్మి ప్రొసీడింగ్ పత్రాలను శనివారం అందజేశారు. గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రొసీడింగ్ కాపీలను అందజేసిన అనంతరం వారు మాట్లాడారు. అర్హులందరికీ గృహలక్ష్మి ద్వారా నిధులు మంజూరవుతారని చెప్పారు. అనంతరం బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సునీత తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొడప్‌గల్‌లో పలువురికి మంజూరైన గృహలక్ష్మి ప్రొసీడింగ్ కాపీలను ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ప్రజల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెడుతున్నారని అన్నారు. దీంతో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ తిర్మల్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ హన్మంత్‌రెడ్డి, ఉప సర్పంచ్ విఠల్, నాయకులు మహద్, విఠల్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



పెద్దకొడప్‌గల్‌లో గృహలక్ష్మి ప్రొసీడింగ్‌ను అందజేస్తున్న ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి

## కాలభైరవస్వామి ఆలయంలో అష్టమి పూజలు



వడల హారంతో కాలభైరవ స్వామి

రామారెడ్డి, అక్టోబ ర్ 7: మండలంలోని కాలభైరవ స్వామి ఆలయంలో శనివారం బహుళ అష్ట మి పూజలను వేద పండితులు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారిని వడల హారం తో అలంకరించారు. ప్రత్యేక పూజలు, హోమ కార్యక్రమాలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టా రు. ఈ సందర్భంగా పలువురు భక్తులు, ప్రజా ప్రతినిధులు స్వామి వారిని దర్శించుకున్నారు. నిజామాబాద్‌కు చెందిన గంగారెడ్డి సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆలయ ఈవో ప్రభు రాంచంద్రం తెలిపారు.

## అందుబాటులో శనగ విత్తనాలు

గాంధారి, అక్టోబర్ 7: యాసంగిలో శనగ పంటను సాగు చేసే రైతుల కోసం గాంధారి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో శనగ విత్తనాలను అందుబాటులో ఉంచినట్లు సొసైటీ చైర్మన్ పెద్దబూరీ సాయికుమార్ శనివారం ఒక ప్రకటన తెలిపారు. 25 కిలోల శనగ విత్తనాల బస్తాను 1865 రూపాయలకు రైతులకు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. విత్తనాలు అవసరం ఉన్న రైతులు సొసైటీ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

# మొక్కల సంరక్షణతోనే పర్యావరణ పరిరక్షణ

ఎల్లారెడ్డి రూరల్, అక్టోబర్ 7: మొక్కలను నాటి సంరక్షిస్తేనే.. పర్యావరణ పరిరక్షణ సాధ్యమని ఎల్లారెడ్డి ఎంపీపీ కర్రె మాధవీ బాల్‌రాజ్‌గౌడ్ అన్నారు. ఎల్లారెడ్డి మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో శనివారం ఆమె కొబ్బరి మొక్కను నాటారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన హరితహారంతో ప్రభుత్వ కార్యాలయాలన్నీ పచ్చని మొక్కలు, చెట్లతో కళకళలాడుతున్నాయని అన్నారు. వాతావరణం ఆహ్లాదకరంగా మారిందని తెలిపారు. గ్రామాలు, పట్టణాల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీవో ప్రకాశ్, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



మొక్కను నాటుతున్న ఎల్లారెడ్డి ఎంపీపీ మాధవి

# యువకులకు క్రీడా సామగ్రి పంపిణీ



యువకులకు క్రీడా సామగ్రి అందజేస్తున్న సర్పంచ్ సవేరా బేగం

నిజాంసాగర్, అక్టోబర్ 7: మహ్మద్‌నగర్ మండలంలోని బూర్గుల్ గ్రామంలో సర్పంచ్ సవేరాబేగం యువకులకు కేసీఆర్ స్పోర్ట్స్ కిట్లను శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. యువకులు క్రీడా పరికరాలను సద్వినియోగం చేసుకొని క్రీడల్లో రాణించాలని అన్నారు. కిట్‌లో క్రికెట్, వాలీబాల్ తదితర క్రీడా పరికరాలు ఉన్నాయని తెలిపారు. అనంతరం మహిళలకు బతుకమ్మ చీరలను అందజేశారు. పండగలను ప్రజలంతా సంతోషంగా జరుపుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు అఫ్జల్, జీవన్, మనీశ్‌రెడ్డి, బాబాగౌడ్, రాములు, సాయాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### ఓపెన్ ఎస్సెస్సీ, ఇంటర్‌లో

## ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

పెద్ద కొడప్‌గల్, అక్టోబర్ 7: ఓపెన్ ఎస్సెస్సీ, ఇంటర్‌లో ప్రవేశాలకు ఈనెల 13వ తేదీ వరకు అవకాశం ఉన్నదని జడ్పీహెచ్ఎస్ ఓపెన్ స్టడీ సెంటర్ అసిస్టెంట్ కో-ఆర్డినేటర్ సీజీ కిషన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కేవలం ఆరు నెలల్లోనే పదో తరగతి, ఇంటర్ పూర్తిచేసే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. 14 ఏండ్లు నిండిన వారు అర్హులని తెలిపారు. మరిన్ని వివరాలకు 9866343898 సెల్ నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

### వందశాతం

## ఇంటి పన్ను వసూలు చేయాలి



జీపీ రికార్డులను పరిశీలిస్తున్న ఎంపీవో ప్రకాశ్

ఎల్లారెడ్డి రూరల్, అక్టోబర్ 7: గ్రామాల్లో వంద శాతం ఇంటి పన్నులను వసూలు చేయాలని ఎంపీవో ప్రకాశ్ కార్యదర్శులకు సూచించారు. మండల పరిధిలోని బ్రాహ్మణ్‌పల్లి గ్రామపంచాయతీని ఆయన శనివారం పరిశీలించారు. గ్రామ పంచాయతీలో రికార్డులను తనిఖీ చేశారు. గ్రామంలో చేపడుతున్న పారిశుధ్య పనులను పరిశీలించారు. కంపోస్ట్‌షెడ్‌లో సేంద్రియ ఎరువులను తయారుచేసి గ్రామపంచాయతీకి అదనపు రాబడి వచ్చేలా చూడాలన్నారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి శంకర్, సిబ్బంది ఉన్నారు.

# అల్పాహారాన్ని పరిశీలించిన జిల్లా విద్యాశాఖ అధికారి

రామారెడ్డి, అక్టోబర్ 7: మండలంలోని ఇసన్నపల్లి గ్రామ ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలలో ప్రారంభించిన సీఎం బ్రేక్‌ఫాస్ట్‌ను జిల్లా విద్యాశాఖాధికారి రాజు శనివారం పరిశీలించారు. ఉదయం పాఠశాలను సందర్శించిన ఆయన.. విద్యార్థులకు మెనూ ప్రకారం పోహా వడ్డించారు. వారితో కలిసి బ్రేక్ ఫాస్ట్ చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందించాలని హెచ్ఎం బాల్‌కిషన్‌కు సూచించారు.

అల్పాహారం రుచి చూస్తున్న డీఈవో

